SA-S-T-5217

Paper code **52801**

# SCHOOL ASSISTANT
# SOCIAL STUDIES
# TELUGU MEDIUM

Series **A**

Booklet No. 538557

*Duration: 150 Minutes* *Max. Marks : 80*

## INSTRUCTIONS TO CANDIDATES

1. Please check the Test Booklet immediately on opening and ensure that it contains all the 160 multiple choice questions printed on it.
2. Separate Optical Mark Reader (OMR) Answer Sheet is supplied to you. The OMR Answer sheet consists of two copies i.e., the Original Copy (Top Sheet) and Duplicate Copy (Bottom Sheet). The OMR sheet contains Hall Ticket Number, Paper Code, Booklet Series, Venue Code, Signature of the Candidate and Invigilator etc.
3. If there is any defect in the Question Paper Booklet or OMR answer sheet, please ask the invigilator for replacement.
4. Since the answer sheets are to be scanned (valued) with Optical Mark Scanner system, the candidates have to USE BALL POINT PEN (BLUE/BLACK) ONLY for filling the relevant blocks in the OMR Sheet including bubbling the answers. Bubbling with Pencil / Ink Pen / Gel Pen is not permitted in the examination.
5. The Test Booklet is printed in four (4) Series, viz. A or B or C or D. The Series A or B or C or D is printed on the right-hand corner of the cover page of the Test Booklet. Mark your Test Booklet Series on side 1 of the OMR Answer Sheet by darkening the appropriate circles with Blue/Black ball point pen.

*Example to fill up the Booklet series*
*If your Test Booklet Series is A, please fill as shown below:*

| |
|---|
| ● |
| B |
| C |
| D |

*If you have not marked the Test Booklet Series at side 1 of the OMR Answer Sheet or marked in a way that it leads to discrepancy in determining the exact Test Booklet Series, then, in all such cases, your Answer Sheet will be invalidated without any further notice.*

6. Each question is followed by 4 answer choices. Of these, you have to select one correct answer and mark it on the Answer Sheet by darkening the appropriate circle for the question. If more than one circle is darkened, that answer will not be valued at all. Use Blue/Black Ball point pen to make heavy black marks to fill the circle completely. Make **no** other stray marks.

*e.g.:* If the answer for Question No. 1 is Answer choice (2), it should be marked as follows:

1. ① ● ③ ④

*(Continued on back cover page.)*

1. ఇటీవల మరణించిన వింబుల్డన్ మాజీ చాంపియన్ జానా నోవాత్న ఏ దేశానికి చెందిన క్రీడాకారిణి?

1) చెక్ రిపబ్లిక్ 2) ఫ్రాన్స్ 3) ఇటలీ 4) జర్మనీ

2. 2017 'అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షక దినోత్సవం' థీమ్ ఏమిటి?

1) ఓజోన్: మిషన్ టు ప్రొటెక్ట్ వరల్డ్

2) మిషన్ ఓజోన్

3) ఓజోన్ అండ్ క్లైమేట్: రిస్టోర్డ్ బై ఎ వరల్డ్ యునైటెడ్

4) కేరింగ్ ఫర్ ఆల్ లైఫ్ అండర్ ద సన్

3. కింది వాటిలో ఏ సదస్సు ఎక్కడ జరిగిందో జతపరచండి:

| | | | |
|---|---|---|---|
| ఎ) | ఆసియాన్ సదస్సు 2017 | 1) | భారతదేశం |
| బి) | బ్రిక్స్ సదస్సు 2017 | 2) | జర్మనీ |
| సి) | జి-20 సదస్సు 2017 | 3) | చైనా |
| డి) | ఆర్‌సిఇపి 2017 | 4) | ఫిలిప్పీన్స్ |

వీటిలో సరియైన జతలను ఎంపిక చేయండి:

1) ఎ-4, బి-2, సి-1, డి-3 2) ఎ-3, బి-1, సి-2, డి-4

3) ఎ-4, బి-3, సి-2, డి-1 4) ఎ-2, బి-3, సి-1, డి-4

4. కింది అంశాలను పరిగణించండి:

ఎ) ఇటీవల అంతర్జాతీయ న్యాయ సంస్థ సభ్యత్వం నుండి అమెరికా బయటికి వచ్చింది.

బి) ఐక్యరాజ్య విద్యా సాంస్కృతిక సంస్థ (యునెస్కో) సభ్యత్వం నుండి 'బురుండీ' బయటికి వచ్చింది.

వీటిలో సరియైన జవాబు ఏది?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే

3) ఎ మరియు బి 4) ఎ మరియు బి రెండూ కావు

5. కింది అంశాలను పరిశీలించండి:

A. SAM (సామ్) అనే రోబో సౌదీ అరేబియా దేశ పౌరసత్వం పొందిన మొట్టమొదటి రోబో.

B. SOFIA (సోఫియా) అనే రోబో మొట్టమొదటి రాజకీయ రోబో.

వీటిలో సరియైన జవాబు ఏది?

1) A మాత్రమే 2) B మాత్రమే

3) A మరియు B 4) A మరియు B రెండూ కావు

6. అంతర్జాతీయ శ్రామిక సంస్థ (ఐ.ఎల్.ఓ.)కు సంబంధించి రెండు ప్రధాన సదస్సులను పరిగణించండి:

ఎ) హింసకు వ్యతిరేకంగా చేసిన ఒడంబడికను భారతదేశం ఆమోదించింది.

బి) బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా చేసిన ఒడంబడికను భారతదేశం సరిదిద్దింది.

వీటిలో సరైన జవాబు ఏది?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే

3) ఎ & బి 4) ఎ & బి రెండూ కావు

7. సంప్రీతి-7 పేరిట మొదలైన భారత్ - బంగ్లాదేశ్ సంయుక్త సైనిక విన్యాసాలు ఏ రాష్ట్రంలో జరిగాయి?

1) మేఘాలయ, మిజోరాం 2) త్రిపుర, పశ్చిమ బెంగాల్

3) పశ్చిమ బెంగాల్, మిజోరాం 4) నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్

8. 2017 ఆసియా కప్ మహిళల హాకీ టోర్నమెంట్‌లో భారత జట్టు బంగారు పతకాన్ని సాధించింది. గతంలో భారత జట్టు ఏ సంవత్సరంలో ఈ పతకాన్ని గెలుచుకుంది?

1) 2010 2) 2008

3) 2006 4) 2004

9. భారతదేశంలోని తొలి మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌ని ఇటీవల ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?

1) పంజాబ్ 2) మహారాష్ట్ర

3) గోవా 4) కర్ణాటక

10. దేశంలోని ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో హిందువులకు మైనారిటీ హోదా ఇవ్వవచ్చా లేదా అనే విషయాన్ని పరిశీలించడానికి ఎవరి అధ్యక్షతన ఒక కమిటీని జాతీయ మైనారిటీ కమిషన్ నియమించింది?

1) సయ్యద్ గయోరుల్ హసన్ కమిటీ 2) జార్జి కురియన్ కమిటీ

3) అశ్విని ఉపాధ్యాయ కమిటీ 4) పి.గిరిదాస్ కమిటీ

11. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పల్స్ రీసెర్చ్ ఎక్కడ ఉంది?

1) ఉత్తర్‌ప్రదేశ్ 2) మధ్యప్రదేశ్

3) గుజరాత్ 4) పంజాబ్

12. భారతదేశంలోని ఏ నగరం తొలిసారిగా సొంతంగా ఒక లోగోను రూపొందించుకుంది?

1) పూణె 2) ఢిల్లీ

3) చెన్నై 4) బెంగళూరు

13. టూరిజం ఆస్ట్రేలియాకి మొదటి భారత మహిళా రాయబారిగా నియమితురాలైన బాలీవుడ్ నటి ఎవరు?

1) కరీనా కపూర్ 2) దీపికా పడుకొనె

3) ఐశ్వర్యా రాయ్ 4) పరిణితీ చోప్రా

14. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేయాలనుకునే ఓబిసి అభ్యర్థుల క్రీమి లేయర్ పరిమితిని భారత ప్రభుత్వం ఎంతకు (రూపాయలలో) పెంచింది?

1) ఆరు లక్షలు 2) ఏడు లక్షలు

3) ఎనిమిది లక్షలు 4) తొమ్మిది లక్షలు

15. జాతీయ రహదారుల్లో ఎలక్ట్రానిక్ టోల్ వసూలు సులువుగా చేసేందుకు నేషనల్ హైవేస్ అథారిటీస్ సంస్థ రూపొందించిన ప్రత్యేకమైన ఏప్ (app) ఏమిటి?

1) MyFASTag 2) MFASTag 3) MineFASTag 4) MiFASTag

16. భారతదేశం డిఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ పితామహుడిగా పేరొందిన లాల్జీ సింగ్ ఇటీవల మరణించారు. ఆయన ఏ ప్రతిష్ఠాత్మక సంస్థకు డైరెక్టర్‌గా ఉండేవారు?

1) సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సిసిఎమ్‌బి)

2) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసిటి)

3) ఇండియన్ ఇమ్యునొలాజికల్స్ లిమిటెడ్

4) సెంటర్ ఫర్ స్టెమ్ సెల్ సైన్స్

17. ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పోర్టల్ పేరు ఏమిటి?

1) జనహిత 2) ప్రజాహిత 3) ప్రజాబాట 4) ప్రజామాట

18. కింది అంశాలను పరిగణించండి:

ఎ). హైదరాబాద్‌లో శాసనసభ భవనం ముందున్న 'అమర వీరుల స్మారక స్థూప' శిల్పకారుడు ఏలె లక్ష్మణ్.

బి) 'ఆర్ట్-లవర్స్' అను సంస్థను బి.నర్సింగ్ రావ్ అను తెలంగాణ చిత్రకారుడు స్థాపించాడు.

సి). బైరోజు వెంకట రమణా చారి అను నిర్మల్ కళాకారుడు తెలంగాణ తల్లి శిల్పాన్ని కొయ్య బొమ్మలతో రూపకల్పన చేశాడు.

వీటిలో సరియైన అంశాలు ఏవి?

1) ఎ మరియు బి మాత్రమే 2) బి మరియు సి మాత్రమే

3) ఎ మరియు సి మాత్రమే 4) ఎ, బి మరియు సి

19. సింగరేణి బొగ్గు తవ్వి తీయడం కోసం 1886లో ఏర్పాటైన కంపెనీ ఏది?

1) సింగరేణి కాలరీస్ లిమిటెడ్
2) నిజాం కోల్ కాలరీస్ లిమిటెడ్
3) హైదరాబాద్ దక్కన్ మైనింగ్ కంపెనీ
4) నిజాం మైనింగ్ కార్పొరేషన్

20. పశ్చిమ, ఉత్తర తెలంగాణ ప్రాంతాన్ని దాదాపు రెండు వందల సంవత్సరాలకు (సా.శ.750-973) పైగా పాలించిన వేములవాడ చాళుక్యుల తొలి రాజధాని ఏది?

1) వేములవాడ
2) బోధన్
3) కరీంనగర్
4) కాళేశ్వరం

21. భారతదేశ విద్యావ్యవస్థలో 10+2+3 మాదిరిని ఈ కమిషన్/కమిటి సిఫార్సు చేసింది.

1) ముదలియార్
2) కొఠారి
3) రాధాకృష్ణన్
4) ఈశ్వరీబాయి పటేల్

22. ఈ క్రింది ప్రవచనాలను పరిశీలించండి.

ఎ) ప్రజాస్వామ్య పౌరసత్వంను పెంపొందించుట

బి) సాంఘిక, నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించుట

సి) వృత్తి సామర్థ్యమును పెంపొందించుట

డి) ఆధునీకరణ ప్రక్రియను త్వరితగతి చేయుట

సరియైన సమాధానాన్ని గుర్తించండి:

1) బి మరియు డి మాత్రమే
2) ఎ మరియు బి మాత్రమే
3) సి మరియు డి మాత్రమే
4) ఎ మరియు సి మాత్రమే

23. ఈ క్రింది వాటిని జత పరచండి:

| | |
|---|---|
| ఎ) 1952-53 | 1) కొఠారి కమిషన్ |
| బి) 1964-66 | 2) జాతీయ విద్యా విధానం |
| సి) 1957-59 | 3) రాధాకృష్ణన్ కమిషన్ |
| డి) 1968 | 4) ముదలియార్ కమిషన్ |
| | 5) స్త్రీ విద్యపై జాతీయ కమిటీ |

సరియైన జతను ఎంపిక చేయండి.

1) ఎ-2, బి-4, సి-3, డి-5
2) ఎ-4, బి-1, సి-5, డి-2
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-3, బి-4, సి-5, డి-2

24. ఈ దిగువ జతలను పరిశీలించండి:

| | |
|---|---|
| ఎ) వృత్తి నైపుణ్యం | 1) జట్టు ఒత్తిడి నుండి అధిగమించాడు |
| బి) జ్ఞానాత్మక నైపుణ్యం | 2) సహానుభూతి |
| సి) సాంఘిక నైపుణ్యం | 3) మంచి ప్రవర్తన |
| డి) భావోద్వేగముల సర్దుబాటు నైపుణ్యం | 4) స్వీయ అప్రమత్తత |
| | 5) వడ్రంగి పని |

సరియైన జతను ఎంపిక చేయండి.

1) ఎ-3, బి-1, సి-4, డి-2
2) ఎ-5, బి-3, సి-1, డి-2
3) ఎ-2, బి-4, సి-1, డి-3
4) ఎ-5, బి-4, సి-2, డి-1

25. ఈ దిగువ నీయబడిన విద్యకు సంబంధించిన జోక్యాలను పరిశీలించండి:

ఎ) NCF

బి) RTE

సి) NPE

డి) NCPCR

ఇ) SUCCESS

కాలక్రమములో సరియైన క్రమమును గుర్తించండి.

1) ఎ, బి, డి, ఇ, సి
2) బి, ఇ, డి, ఎ, సి
3) సి, ఎ, డి, ఇ, బి
4) డి, ఎ, సి, బి, ఇ

26. విద్యార్థుల ప్రతిభను అంచనా వేయుటకు సంబంధించిన కొన్ని పద్ధతులను ఈ దిగువ పేర్కొనబడినవి. వాటిని పరిశీలించండి.

ఎ) ఎలిమెంటరీ స్థాయిలో మూడవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు మౌఖిక, రాత మరియు పరిశీలన వంటి వివిధ పద్ధతులను అసెస్మెంట్‌నకు ఉపయోగించవచ్చు.

బి) ఏడవ తరగతి నుండి పరీక్షలను టెర్మ్ వారీగా ప్రారంభించవచ్చు

సి) మూడవ తరగతి నుండి పిల్లల యొక్క స్వీయ మూల్యాంకనము కూడా రిపోర్టు కార్డులో ఒక భాగము కావచ్చు.

ఇందులో ఎన్‌సిఎఫ్-2005 సూచించిన సరియైన సూచనలను గుర్తించండి.

1) ఎ మరియు బి మాత్రమే
2) బి మరియు సి మాత్రమే
3) ఎ మరియు సి మాత్రమే
4) ఎ, బి మరియు సి

27. ఉపాధ్యాయ విద్యకు సంబంధించి ఎన్‌సిఎఫ్-2005 చేసిన సూచనలను పరిశీలించండి.

ఎ) ఉపాధ్యాయ విద్య పాఠశాల వ్యవస్థకు ఉద్భవించే అత్యవసరాలకు సున్నితంగా ఉండాలి., మిక్కిలి చైతన్యవంతమవ్వాలి

బి) అభ్యసనా వాతావరణమును కల్పించుట కొరకు ఉపాధ్యాయునకు స్వతంత్ర్యత అవసరం లేదు

సి) ఉపాధ్యాయ విద్య, విద్యార్థి- ఉపాధ్యాయులకు హితబోధకునిగా సలహాలు ఇచ్చే నైపుణ్యాలను, సామర్థ్యాలను కలిగించే సహాయకారిగా అభ్యసనం సులభతరం చేసి అభివృద్ధి పరిచే విధంగా ఉండాలి.

ఇందులో సరియైనది.

1) ఎ మాత్రమే
2) ఎ మరియు సి మాత్రమే
3) సి మాత్రమే
4) బి మరియు సి మాత్రమే

28. చెవిటివారి కొరకు 'చేతివేళ్ల స్పర్శ ద్వారా స్పెల్లింగును' తెలుసుకొనుటకు తొలి భాషాంతరమును రూపొందించినవారు.

1) వాలెన్‌టైన్ వాయ్
2) షాదర్ లిపీ
3) జాన్ మరేగాస్‌పర్డ్ ఇటార్డ్
4) జాన్ క్రిష్టోఫర్

29. ఈ దిగువ జతలను పరిశీలించండి.

ఎ) డిస్‌గ్రాఫియా – చేతిరాత వైకల్యము

బి) డిస్ ప్రాక్సియా – అంకగణిత వైకల్యము

సి) డిస్ లెక్సియా – పఠన వైకల్యము

సరియైన జతలను ఎంపిక చేయండి.

1) ఎ, బి మరియు సి
2) ఎ మరియు బి మాత్రమే
3) ఎ మరియు సి మాత్రమే
4) బి మరియు సి మాత్రమే

30. ఈ దిగువ జతలను పరిశీలించండి.

ఎ) శాంతి — 1) సౌందర్య సంబంధమైన విలువలు

బి) నీతులు — 2) సాంఘిక బాధ్యతలకు సంబంధించిన విలువలు

సి) మధుర స్వరం ఎడల గౌరవం, శ్రద్ధ — 3) వ్యక్తిగత సిద్ధాంతములను సూచించును

సరియైన జతలను ఎంపిక చేయండి.

1) ఎ-1, బి-3, సి-2
2) ఎ-3, బి-1, సి-2
3) ఎ-1, బి-2, సి-3
4) ఎ-2, బి-3, సి-1

31. ఈ దిగువ వివరణలను పరిశీలించండి.

ఎ) 'పై నుండి దిగువకు' అను ఉపగమనము

బి) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య దీర్ఘకాలం నిలువగల ఆర్థిక భాగస్వామ్యం

సి) ప్రత్యేకంగా దృష్టి సారించదగిన గ్రూపు వారికి సంబంధించిన విద్య సర్వశిక్ష అభియాన్‌కు చెందిన ప్రధాన అంశాలకు సంబంధించిన సరియైన వివరణలను ఎంపిక చేయండి.

1) ఎ మరియు సి మాత్రమే
2) ఎ, బి మరియు సి
3) బి మరియు సి మాత్రమే
4) ఎ మరియు బి మాత్రమే

32. "తన పరిసరాలను నియంత్రించగలిగి తన అవకాశాలు అందిపుచ్చుకోగలిగే విధంగా వ్యక్తి యొక్క సకల శక్తి సామర్థ్యాలను వికాసం చెందించేదే విద్య" అని విద్యను నిర్వచించినది

1) జాన్ డ్యూయీ
2) పెస్టా లీజి
3) ఫ్రోబెల్
4) స్పెన్సర్

33. 'ఆధునీకరణ ప్రక్రియను వేగిరపరచడం' విద్యా లక్ష్యంగా సూచించినది.

1) మాల్కం ఆదిశేషయ్య కమిటీ
2) మొదలియార్ కమిషన్
3) కొఠారి కమిషన్
4) నూతన విద్యా విధానం 1986

34. 1910 సంవత్సరంలో ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యావకాశాలను భారతదేశంలో కల్పించాలని రాజ్య సంబంధమైన శాసనమండలిలో ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టినవారు.

1) బాల గంగాధర్ తిలక్
2) చిత్తరంజన్ దాస్
3) గోపాలకృష్ణ గోఖలే
4) లాలా లజపతిరాయ్

35. ఆర్.టి.ఇ. చట్టం-2009, చాప్టర్-4, సెక్షన్ 29 ఈ అంశమును ప్రస్తావిస్తుంది.

1) కరికులమ్ మరియు మూల్యాంకన విధానములు
2) ఉపాధ్యాయ - విద్యార్థి నిష్పత్తి
3) పరీక్షలు మరియు సర్టిఫికెట్లు
4) బాలల హక్కుల పర్యవేక్షణ

36. కేంద్ర ప్రధాన సమాచార కమిషనర్ మరియు ఇతర కమిషనర్‌లను ఈ దిగువ సభ్యులు గల కమిటీ సూచనల మేరకు భారత రాష్ట్రపతి నియమిస్తారు.

1) ప్రధానమంత్రి అధ్యక్షులుగా, లోక్‌సభలో మరియు రాజ్యసభలో ప్రతిపక్ష నాయకులు సభ్యులుగా ఉన్న కమిటీ.

2) ప్రధానమంత్రి అధ్యక్షులుగా, లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకులు మరియు ప్రధానమంత్రి సూచించిన ఒక కేంద్ర క్యాబినెట్ మంత్రి సభ్యులుగా ఉన్న కమిటి.

3) ప్రధానమంత్రి అధ్యక్షులుగా, లోక్‌సభ స్పీకరు మరియు రాజ్యసభ చైర్మన్ సభ్యులుగా ఉన్న కమిటీ.

4) లోక్‌సభ స్పీకరు అధ్యక్షులుగా, లోక్‌సభ మరియు రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు సభ్యులుగా ఉన్న కమిటీ.

37. ఈ దిగువ వాటిలో ఏది ఆర్ఎంఎస్ఎ యొక్క లక్ష్యం "కాదు"?

1) నియమిత స్టాండర్డ్ మేరకు ప్రతి సెకండరీ పాఠశాలలో భౌతిక వసతులు, సిబ్బంది, కావలసిన సామగ్రిని సమకూర్చుట.

2) నివాసమునకు 5 కిలోమీటర్ల పరిధిలో సెకండరీ పాఠశాల 7-10 కిలోమీటర్ల పరిధిలో ఉన్నత సెకండరీ పాఠశాల సౌకర్యమును కల్గించుట.

3) 2017 నాటికి సెకండరీ విద్యలో సార్వజనిక అందుబాటు, 2020 నాటికి సార్వజనిక నిలుపుదలను సాధించుట.

4) ప్రతి మండల కేంద్రంలో మాదిరి పాఠశాలను ఏర్పాటుచేయుట.

38. క్రోమోజోముల అపసవ్యత వలన కలుగు మానసిక వైకల్యంను ఇలా పిలుస్తారు.

1) డౌన్ సిండ్రోమ్
2) క్రెటినిజం
3) ఫినైల్ కీటోన్యూరియా
4) క్రేనియల్ అనోమలిస్

39. సెకండరీ విద్య సార్వజనీకరణకు సంబంధించి, ఓపెన్ స్కూల్ వ్యవస్థ పూర్తిగా అభివృద్ధి చెందినప్పుడు కనీసం సెకండరీ విద్యలో 15% విద్యార్థులను కవర్ చేయాలని ఈ కమిటీ సూచించింది.

1) యశ్‌పాల్ కమిటీ
2) కేబ్ కమిటీ
3) ప్రొఫెసర్ రాంమూర్తి కమిటీ
4) సచార్ కమిటీ

40. జాతీయ సార్వత్రిక పాఠశాలలను ఈ సంవత్సరంలో స్థాపించడం జరిగింది.

1) 1992
2) 1978
3) 1987
4) 1989

41. హిమాలయ పర్వతాల గురించి ఈ క్రింది వాటిని పరిగణించండి:

A) అన్నిటికంటే ఉత్తరాన ఉన్న పర్వతాలను హిమాద్రి శ్రేణి అంటారు.

B) పీర్ పంజాల్ హిమాద్రి శ్రేణిలో భాగం.

C) హిమాద్రి శ్రేణిలో హిమానీనదాలు ఉంటాయి.

D) కంగ్ర, కులు లోయలు హిమాద్రి శ్రేణిలో భాగం.

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, B మాత్రమే
2) B, C మాత్రమే
3) A, C మాత్రమే
4) A, C, D మాత్రమే

42. క్రింది భారతదేశ పీఠభూములు వాటి దిక్కులు/భాగాలను పరిగణించండి:

A) మాల్వా పీఠభూమి పశ్చిమం వైపు కలదు.

B) చోటా నాగపూర్ పీఠభూమి ఉత్తరం వైపు కలదు.

C) దక్కన్ పీఠభూమి నర్మదానది దక్షిణం వైపు కలదు

D) నీలగిరి పర్వతాలు దక్కన్ పీఠభూమిలో భాగం.

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, B మాత్రమే
2) A, B, C మాత్రమే
3) B, C, D మాత్రమే
4) A, C, D మాత్రమే

43. నక్షత్రాలకు సంబంధించి ఈ క్రింది అంశాలలో ఒకటి సరైనది కాదు:

1) నక్షత్రాలు పుడుతూ ఉంటాయి.
2) నక్షత్రాలు పెరుగుతూ ఉంటాయి.
3) నక్షత్రాల పరిమాణాలలో మార్పులు ఉండవు.
4) నక్షత్రాలు చనిపోతూ ఉంటాయి.

44. సముద్రపు నీటిలోని కరిగిన ఖనిజాలలో ఉప్పు శాతం ఎంత?

1) 69.7%
2) 52.33%
3) 77.8%
4) 61.8%

45. క్రింది పవనాలను అవి వీచే ప్రాంతాలతో జతపరచండి:

| **పవనం** | **ప్రాంతం** |
|---|---|
| A) చినూక్ | 1) ఆండీస్ |
| B) మిస్ట్రాల్ | 2) దక్షిణ అమెరికా |
| C) ఫ్యూనా | 3) అమెరికా-కెనడా |
| D) పాంపెరో | 4) ఉత్తర భారతదేశం |
| | 5) ఫ్రాన్స్ |

సరైన జవాబును ఎంచుకోండి:

1) A-4; B-3; C-5; D-2
2) A-5; B-2; C-1; D-3
3) A-4; B-5; C-2; D-1
4) A-3; B-5; C-1; D-2

46. వివిధ కాలలలోని పటాలకు సంబంధించి కింది అంశాలను పరిగణించండి:

A) సుమేరియన్లు మట్టి పలకలపై పటాలను తయారుచేశారు.

B) బాబిలోనియన్ల ప్రపంచ పటంలో త్రికోణాకారంలో తొమ్మిది దీవులు ఉన్నాయి.

C) హెకేటియస్ ఆధారంగా గీసిన ప్రపంచ పటంలో గ్రీసు మధ్య భాగంలో ఉన్నది.

D) రోమన్ వ్యాపారస్తులు పటాల ఆధారంగా భారత తీరాన్ని చేరుకున్నారు.

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, B, C మాత్రమే 2) B, C, D మాత్రమే

3) A, C, D మాత్రమే 4) A, B, D మాత్రమే

47. ఖండాంతర్గత శీతోష్ణస్థితి అంటే ఏమిటి?

1) గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలలో చాలా తేడా ఉండటం

2) గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలలో అల్ప తేడా ఉండటం

3) గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలలో తేడా లేకపోవడం

4) సాధారణంగా సంవత్సరమంతా శీతోష్ణస్థితులు ఒకేరకంగా ఉండటం

48. క్రింది వాటిలో తెలంగాణలో పూర్తి నల్ల మృత్తికల నేల కలిగిన జిల్లా ఏది?

1) కొమురం భీం 2) భద్రాద్రి

3) జనగామ 4) జగిత్యాల

49. ఎస్కిమోలు ధరించే కోట్లను ఏమని అంటారు?

1) ఫర్ కోటులు 2) శేర్వానిలు 3) పర్కాలు 4) ముక్ లుక్

50. క్రింది అంశాలను వాటి సంబంధిత నీటి చక్ర దశలతో జతపరచుము:

| **అంశం** | **నీటి చక్ర దశ** |
|---|---|
| A) భూ ఉపరితలం మీద ఉన్న నీరు ఆవిరి కావడం | 1) ద్రవీభవనం |
| B) నీరు చిన్న నీటి బిందువులుగా, మేఘాలుగా మారటం | 2) అవపాతం |
| C) వాతావరణంలోని నీరు భూమి ఉపరితలానికి చేరడం | 3) భూగర్భ జలం |
| D) భూమి లోపలికి నీరు ఇంకడం | 4) రవాణా |
| | 5) బాష్పీభవనం |

సరైన జవాబును ఎంచుకోండి:

1) A-4; B-1; C-5; D-2 2) A-5; B-1; C-2; D-3

3) A-4; B-3; C-2; D-1 4) A-2; B-5; C-1; D-3

51. భారత దేశంలో జనపనార పరిశ్రమకు సంబంధించి క్రింది వాటిని పరిగణించండి:

A) ప్రపంచ జనపనార వస్తు ఉత్పత్తిలో భారతదేశం మొదటి స్థానం వహిస్తుంది.

B) ప్రపంచ జనపనార వస్తు ఎగుమతిలో భారతదేశం మొదటి స్థానం వహిస్తుంది.

C) భారతదేశంలో జనపనార పరిశ్రమ పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ నదీ తీరం వెంట కేంద్రీకృతమైంది.

D) పర్యావరణానికి హాని కల్గించడం వల్ల జనపనార పదార్థాలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ తగ్గుతుంది.

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, B మాత్రమే
2) B, C, D మాత్రమే
3) A, C మాత్రమే
4) A, C, D మాత్రమే

52. క్రింది వాటిలో సిమెంటు పరిశ్రమకు ముడి సరుకు కానిది ఏది?

1) అల్యూమినియం
2) జిప్సం
3) సిలికా
4) రబ్బరు

53. అంతర్వేది అంటే ఏమిటి?

1) రెండు డెల్టాల మధ్య ప్రాంతం
2) రెండు నదుల మధ్య ప్రాంతం
3) వేదాలను అవపాసన పోసిన వాడు
4) ఆత్మకు, పరమాత్మకు మధ్య గల సంబంధాన్ని ఎరిగినవాడు

54. క్రింది జిల్లాలలో ఒకటి తెలంగాణలో అత్యల్ప స్థాయి సముద్ర మట్టం (0-150 MSL) లోపు ఉన్న ప్రదేశం:

1) ఖమ్మం
2) నిజామాబాద్
3) యాదాద్రి
4) మహబూబ్ నగర్

55. క్రింది ఆఫ్రికా దేశాలు వాటిని వలసలుగా పాలించిన యూరప్ దేశాలతో జతపరచండి:

| **ఆఫ్రికా దేశం** | **యూరప్ దేశం** |
|---|---|
| A) అంగోలా | 1) జర్మనీ |
| B) మెడగాస్కర్ | 2) బెల్జియం |
| C) నైజీరియా | 3) ఫ్రాన్స్ |
| D) నమీబియ | 4) పోర్చుగల్ |
| | 5) బ్రిటన్ |

సరైన జవాబును ఎంచుకోండి:

1) A-4; B-3; C-5; D-1
2) A-2; B-1; C-5; D-3
3) A-4; B-3; C-2; D-5
4) A-3; B-5; C-4; D-1

56. క్రింది వాటిలో ఒకటి యూరప్‌లోని ద్వీపం కాదు:

1) సర్డీన 2) సిసిలీ

3) గ్రనేడ 4) ఐర్లాండ్

57. క్రింది వాటిలో సరిగ్గా జతపరచబడనిది ఏది?

1) కందికల్ కొండలు: జయశంకర్-భూపాలపల్లి 2) అనంతగిరి కొండలు: వికారాబాద్

3) సాత్ మల కొండలు: ఆదిలాబాద్ 4) రాఖి కొండలు: సిద్ధిపేట

58. కింది వాటిలో తెలంగాణ రాష్ట్రంలో అత్యల్ప వర్షపాతం (60 సె.మీ.. కంటే తక్కువ) నమోదు అయ్యే జిల్లా ఏది?

1) జోగులాంబ గద్వాల 2) సిద్ధిపేట

3) సూర్యాపేట 4) కొమరం భీం

59. కర్కాటక రేఖ ఎక్కడ ఉన్నది?

1) ఆర్కిటిక్ వలయ సమీపంలో 2) భూమధ్య రేఖ క్రింది భాగంలో

3) భూమధ్య రేఖ పైభాగంలో 4) అంటార్కిటిక్ వలయ సమీపంలో

60. క్రింది అగ్ని పర్వతాలు, అవి ఉన్న ప్రాంతాలతో జతపరచండి:

| **అగ్ని పర్వతం** | **ప్రాంతం** |
|---|---|
| A) కోటోపాక్సి | 1) వెస్ట్ ఇండీస్ |
| B) ఫుజియామా | 2) టాంజానియా |
| C) కిలిమంజారో | 3) జపాన్ |
| D) మౌంట్ పీలి | 4) ఈక్వెడార్ |
| | 5) ఫిలిప్పైన్స్ |

సరైన జవాబును ఎంచుకోండి:

1) A-4; B-2; C-5; D-1 2) A-5; B-1; C-2; D-3

3) A-4; B-3; C-2; D-1 4) A-5; B-3; C-1; D-2

61. భూమి ఆకృతికి సంబంధించి క్రింది వాటిని పరిగణించండి:

A) భూమి ఖచ్చితమైన గోళాకారంలో ఉంటుంది.

B) భూమి ఉత్తర, దక్షిణ ధ్రువాల దగ్గర కొద్దిగా నొక్కుకుపోయి ఉంటుంది.

C) గ్లోబులు భూమి ఆకారాన్ని ఖచ్చితంగా చూపిస్తాయి.

D) భూమధ్య రేఖ వద్ద భూమి కొద్దిగా ఉబ్బినట్లు ఉంటుంది.

1) A, B, C మాత్రమే 2) B, D మాత్రమే

3) A, C మాత్రమే 4) A, C, D మాత్రమే

62. "స్టెప్పీలు" అంటే ఏమిటి?

1) శృంగాకారపు అడవులు
2) యూరేషియలోని సమశీతోష్ణ మండల గడ్డి భూములు
3) ఉష్ణ మండల గడ్డి భూములు
4) మధ్యధరా వృక్షజాలం

63. క్రింది ఆదిమానవుల కాలం నాటి సమూహ లక్షణాలను పరిగణించండి:

A) ధనిక, పేద తేడాలు లేకపోవడం
B) వేటాడిన జంతువులకు కృతజ్ఞత తెలిపేవారు
C) ముఖ్య నిర్ణయాలు సామూహికంగా తీసుకునేవారు
D) ఆహార వేటలో స్త్రీలు, పిల్లల పాత్ర ఉండేది కాదు

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, C, D మాత్రమే
2) B, C, D మాత్రమే
3) A, B, C మాత్రమే
4) A, B, C, D

64. క్రింది వాటిలో ఒకటి మహాజనపదాల కాలం నాటి ముఖ్య పురాతత్వ ప్రాంతం కాదు:

1) అత్రంజిఖేర 2) కౌశంబి 3) గుర్జర 4) అయోధ్య

65. అశోకుని ఆలోచనలకు సంబంధించి క్రింది వాటిని పరిగణించండి:

A) దేవతా పూజలు, జంతు బలులకు స్థానం లేదు
B) జంతు వైద్య సదుపాయాల ఏర్పాటు
C) మత సామరస్యం
D) బానిస, సేవక వ్యవస్థల నిషేధం

సరైన జవాబును ఎంచుకొనుము:

1) A, C, D మాత్రమే
2) B, C, D మాత్రమే
3) A, B, C మాత్రమే
4) A, B, C, D

66. వేదం కాలంలోని ముఖ్యమైన ముగ్గురు దేవతలు ఎవరు?

1) పశుపతి, ఆదిశక్తి, యముడు
2) అగ్ని, ఇంద్రుడు, సోమలత
3) బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడు
4) వాయు, పర్వతుడు, బలదేవుడు

67. "మువ్వేందవేలన్", "అరయ్యార్" అనునవి ఏమిటి?

1) చోళుల సభలోని మంత్రి, సేనాదిపతుల పేర్లు.
2) చోళుల కాల చరిత్రను తెలిపే తమిళ గ్రంధాలు.
3) చోళులు ధనవంతులైన భూస్వాములకు ఇచ్చిన బిరుదులు.
4) చోళుల సభలోని ముఖ్య కోశాధికారి, పన్నుల అధికార్ల పేర్లు.

68. క్రింది కాకతీయ రాజుల పేర్లను వారి కాలాన్ని బట్టి మొదటి నుంచి చివరి వరకు క్రమానుగత శ్రేణిలో అమర్చండి:

A) రెండవ ప్రతాప రుద్రుడు
B) రెండో ప్రోలరాజు
C) గణపతి దేవుడు
D) రుద్రదేవుడు

సరైన జవాబును ఎంచుకోండి:

1) D, B, C, A 2) B, D, C, A 3) C, B, D, A 4) B, A, C, D

69. విజయనగర రాజ్యాన్ని సందర్శించిన నికోలో కోంటి, డోమింగో పెయిజ్‌లు ఏ ఏ దేశాలకు చెందిన వారు?

1) స్పెయిన్, ఫ్రాన్స్ వరుసగా
2) పోర్చుగీసు, చైనా వరుసగా
3) ఇటలీ, స్పెయిన్ వరుసగా
4) ఇటలీ, పోర్చుగీసు వరుసగా

70. మొఘల్ కాలం నాటి మన్సబ్ దార్ల గురించి క్రింది వాటిని పరిగణించండి:

A) మన్సబ్ దారీ వ్యవస్థ వంశ పారంపర్యమైనది.
B) మన్సబ్ దార్లకు గుర్రపు రౌతులను, అశ్విక దళాలను పెంచి పోషించే బాధ్యతలు ఉండేవి.
C) ప్రతీ మన్సబ్ దారు తన ప్రత్యేక మన్సబ్ ప్రాంతానికి జీవితాంతం ఒకేచోట పనిచేసే వాడు.
D) మన్సబ్ దార్ మరణానంతరం అతని యావత్ ఆస్తిని చక్రవర్తి జప్తు చేసుకునేవాడు.

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, C, D మాత్రమే
2) A, C మాత్రమే
3) B, D మాత్రమే
4) A, B, C మాత్రమే

71. సీడెడ్ జిల్లాలు అనగా:

1) కడప, కర్నూలు, బీదర్, రాయిచూరు
2) చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు
3) రాయిచూరు, కర్నూలు, కడప, చిత్తూరు
4) అనంతపురం, బళ్ళారి, కడప, కర్నూలు

72. కాదంబరి గంగూలి ఎవరు?

1) సుభాష్ చంద్ర బోస్ అనుయాయురాలు
2) బెంగాలుకు చెందిన ప్రముఖ సంగీత కళాకారిణి
3) కాంగ్రెస్ మొదటి మహిళా గ్రాడ్యుయేట్ ప్రతినిధి
4) కాంగ్రెస్ మొదటి మహిళా అధ్యక్షురాలు

73. రవీంద్రనాథ్ ఠాగూర్ బ్రిటిష్ ప్రభుత్వం తనకిచ్చిన 'నైట్ హుడ్' ను క్రింది సంఘటనకు/చర్యకు నిరసనగా పరిత్యజించాడు?

1) జలియన్ వాలా బాగ్ మారణకాండ
2) బెంగాల్ విభజన
3) చౌరీ చౌర హింసాత్మక ఘటన
4) ఉప్పు పన్ను వసూలు

74. స్త్రీల అభిప్రాయాల కంటే పురుషుల అభిప్రాయాలకు ప్రాధాన్యతను ఇచ్చినందుకు గణతంత్రాన్ని విమర్శించిన సంస్కృతిక పునరుజ్జీవ కాలంనాటి వేనిసు మహిళా రచయిత్రి పేరేమి?

1) జెన్నిఫర్ లోపెజ్ 2) కాస్టాండ్ర ఫెడీల్ 3) ఇసాబెల్లా డి ఎస్టే 4) ఫ్రాన్సెస్కా నోవిమి

75. క్రింది వారిలో పునరుజ్జీవ కాలానికి చెందిన ఖగోళ శాస్త్రవేత్త కానిది ఎవరు?

1) రోజర్ బాకన్ 2) ఎరాస్మస్ ముండస్

3) గలిలెయి గెలీలియో 4) నికోలస్ కోపర్నికస్

76. ఎవరి నాయకత్వంలో ఫ్రాన్స్ మూడవసారి రిపబ్లిక్‌గా ప్రకటించుకున్నది?

1) లియోన్ గాంబెట్టా 2) అబ్బీసయస్

3) రాబిస్పియర్ 4) నెపోలియన్ బోనపార్టే

77. వెనిజులాను విముక్తం చేసిన విప్లవ సైన్య నాయకుడు ఎవరు?

1) సాన్ మార్టిన్ 2) సైమన్ బొలివర్

3) ఫిడేల్ కాస్ట్రో 4) ఎర్నెస్టో చేగువేరా

78. ఆఫ్రికాలోని కాంగో స్వేచ్ఛా రాజ్యంను తన స్వంత ఆస్తిగా ప్రకటించుకున్న బెల్జియం రాజు ఎవరు?

1) లియో అగస్టిన్ II 2) లియోనార్డో III

3) లియోపోల్డ్ II 4) బ్రెజవిల్లీ I

79. 'ది హిస్టరీ ఆఫ్ ఎ సోవియెట్ కలెక్టివ్ ఫాం' రచయిత ఎవరు?

1) సెర్జ్ ష్మెమాన్ 2) ఫ్యోదర్ దోస్తోవిస్కి

3) మాక్సిం గోర్కి 4) ఫెడార్ బెలోవ్

80. క్రింది వారిలో "పురుషుల ప్రపంచంలో, అతని ప్రధాన రంగంలో మహిళలు జోక్యం చేసుకోవడం సరైనది కాదు" అని అన్న వారు ఎవరు?

1) జోసెఫ్ స్టాలిన్ 2) బెనిటో ముస్సోలినీ

3) అడాల్ఫ్ హిట్లర్ 4) బెర్ట్రాండ్ రస్సెల్

81. 1947 ఆగస్టు 15 నాటికి భారతదేశంతో విలీన ఒప్పంద పత్రంపై సంతకం చేయని మూడు సంస్థానాలు ఏవి?

1) గ్వాలియర్, కాశ్మీర్, హైదరాబాద్ 2) కూచ్ బీహార్, కొల్హాపూర్, ట్రావెన్కోర్

3) కాశ్మీర్, హైదరాబాద్, జంజీర 4) కాశ్మీర్, హైదరాబాద్, జునాఘడ్

82. గ్రీన్ పీస్ ఉద్యమం మొదట దేనికి వ్యతిరేకంగా మొదలైంది?

1) అమెరికా అణు పరీక్షలు 2) ఓజోను పొర విధ్వంసం

3) పారిశ్రామిక కాలుష్యం 4) భూమి సగటు ఉష్ణోగ్రతల పెరుగుదల

83. 'నర్మదా బచావో' ఉద్యమలోని అనేక ధోరణులకు కలగలసి ఉన్న వాటికి సంబంధించి క్రింది వాటిని పరిగణించండి:

A) మూలవాసీ ప్రజల ఉద్యమం
B) నయా-ఉదారవాద సమర్థ ఉద్యమం
C) భూనిర్వాసితుల ఉద్యమం
D) భూపరిరక్షణ రైతు ఉద్యమం

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, C, D మాత్రమే
2) A, C మాత్రమే
3) B, D మాత్రమే
4) A, B, C మాత్రమే

84. 1956 'పెద్ద మనషుల' ఒప్పందం అంశాలకు సంబంధించి క్రింది వాటిని పరిగణించండి:

A) తెలంగాణలోని రెవెన్యూ మిగులును తెలంగాణకే ఖర్చు చేయాలి.
B) 20 శాసన సభ్యులచే చట్టబద్ధమైన తెలంగాణ ప్రాంతీయ సంఘం ఏర్పాటు.
C) ఆంధ్ర ప్రదేశ్ మంత్రుల బృందంలో 50% తెలంగాణ నుండి, 50% ఆంధ్ర నుండి ఉండాలి.
D) తెలంగాణ వ్యవసాయ భూమిని తెలంగాణేతరులకు అమ్మకంపై సంపూర్ణ నిషేధం.

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, B మాత్రమే
2) A, C మాత్రమే
3) B, C, D మాత్రమే
4) A, B, C, D

85. 1946 భారత రాజ్యాంగ సభ ఎన్నికలకు సంబంధించి క్రింది అంశాలను పరిగణించండి:

A) 1946లో రాష్ట్రాల శాసన సభ్యుల ఎన్నిక సార్వత్రిక వయోజన ఓటు హక్కు ద్వారా జరిగినాయి.
B) రాజ్యాంగ సభ సభ్యులను రాష్ట్ర శాసన సభలు పరోక్షంగా ఎన్నుకున్నాయి.
C) బ్రిటిష్ ప్రత్యక్ష పాలనలోని రాష్ట్రాలు 292 సభ్యులను ఎన్నుకున్నాయి.
D) అన్ని సంస్థానాలు కలిసి 98 సభ్యులను ఎన్నుకున్నాయి.

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, D మాత్రమే
2) A, C మాత్రమే
3) B, C మాత్రమే
4) B, C, D మాత్రమే

86. భారత రాజ్యాంగలోని కేంద్రీకరణ అంశాలు నిరంకుశ అధికారంగా మారి ఫాసిస్టు ఆదర్శాల వైపు తీసుకు వెళ్ళగలవని వ్యాఖ్యానించిన వారెవరు?

1) సర్దార్ వల్లబ్ భాయి పటేల్
2) డి.ఎస్. సేథ్
3) డా. బి.ఆర్. అంబేద్కర్
4) కె.ఎం. మున్షి

87. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటింగు వయస్సు 21 ఏండ్ల నుండి 18 ఏండ్లకు తగ్గించారు?

1) 56 వ సవరణ, 1987
2) 60 వ సవరణ, 1988
3) 61 వ సవరణ, 1988
4) 63 వ సవరణ, 1990

88. ఓటింగు సమయంలో చెరిగిపోని ఇండెలిబుల్ సిరా గుర్తుకు సంబంధించి క్రింది వాటిని పరిగణించండి:
   A) సిరా గుర్తును కుడి చేయి చూపుడు వేలుపై వేస్తారు.
   B) సిరా గుర్తును ఎడమ చేయి చూపుడు వేలుపై వేస్తారు.
   C) సిరా గుర్తును ఓటు హక్కు వినియోగించిన తర్వాత వేస్తారు.
   D) సిరా గుర్తును ఓటు హక్కు వినియోగించుకునే ముందు వేస్తారు.
   సరైన జవాబును ఎంచుకోండి:
   1) A, C మాత్రమే 2) A, D మాత్రమే 3) B, C మాత్రమే 4) B, D మాత్రమే

89. భారత రాజ్యాంగం ప్రకారం తాత్కాలికంగా కూడా రద్దు చేయబడలేని హక్కులేవి?
   1) శాంతియుతంగా సమావేశమయ్యే హక్కు, సంఘాలుగా ఏర్పడే హక్కు.
   2) స్వేచ్ఛగా సంచరించే, ఎక్కడైనా నివసించే హక్కులు.
   3) జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛలు.
   4) మత స్వాతంత్ర్యం, సాంస్కృతిక హక్కులు

90. క్రింది చట్టాలు రూపొందించిన సంవత్సరాన్ని బట్టి క్రమానుగత శ్రేణిలో అమర్చండి:
   A) బాల నేరస్తుల న్యాయ చట్టం.
   B) బాలల లైంగిక వేదింపుల నిరోధక చట్టం.
   C) బాల కార్మికుల (నిషేధం, క్రమబద్ధీకరణ) సవరణ చట్టం.
   D) బాల్య వివాహాల నిషేద చట్టం
   సరైన జవాబును ఎంచుకోండి:
   1) D, B, A, C 2) D, A, C, B
   3) B, C, A, D 4) A, B, D, C

91. క్రిమినల్ న్యాయ సవరణ చట్టం 2013 (నిర్భయ చట్టం) నకు సంబంధించి క్రింది వాటిని పరిగణించండి:
   A) బాధితులు వ్యక్తిగతంగా పోలీసు అధికారుల ముందు హాజరు కావాల్సిన అవసరం లేదు.
   B) విచారణను బాధితుల కోరిక మేరకు వీడియో చిత్రీకరణకు అవకాశం
   C) కనీస జైలు శిక్ష 22 సంవత్సరాలు.
   D) మహిళపై ఆసిడ్ దాడి సందర్భంలో దాడి దారుడు మరణించినప్పటికీ సదరు మహిళకు ఎటువంటి శిక్ష పడదు.
   సరైన జవాబును ఎంచుకోండి:
   1) A, C మాత్రమే 2) B, D మాత్రమే
   3) A, B, C మాత్రమే 4) A, B, D మాత్రమే

92. శాశ్వత డ్రైవింగు లైసెన్సు పొందే ప్రక్రియలో క్రింది వాటిలో ఒకటి సరైనది కాదు:
   1) లెర్నర్ లైసెన్స్ పొందిన వారే శాశ్వత లైసెన్స్ పొందేందుకు అర్హులు.
   2) లెర్నర్ లైసెన్స్ పొందిన 30 రోజుల నుండి 150 రోజులలోపు మాత్రమే శాశ్వత లైసెన్సుకు దరఖాస్తుకు వీలు కలదు.
   3) నిర్ణీత చోదక పరీక్షలు నిర్వహించిన పిదప మాత్రమే లైసెన్సును జారి చేస్తారు.
   4) డ్రైవింగు లైసెన్సు పొందడానికి కనీస వయస్సు 18 సంవత్సరాలు కలిగి ఉండాలి.

93. "సామాజిక, ఆర్థిక జీవితాలలో సమానత్వం తీసుకొనిరానిచో రాజకీయ ప్రజాస్వామ్యం ముప్పులో పడుతుంది" అని రాజ్యాంగ సభలో హెచ్చరించిన వారు ఎవరు?

1) రాజేంద్ర ప్రసాద్
2) జవహర్‌లాల్ నెహ్రూ
3) డా. బి.ఆర్. అంబేద్కర్
4) రాంమనోహర్ లోహియ

94. 1951-52 మొదటి లోకసభ ఎన్నికలకు సంబంధించి క్రింది వాటిని పరిగణించండి:

A) ఈ ఎన్నికల నిర్వహణకు నాలుగు నెలలు పట్టింది.
B) అంతిమంగా ఈ ఎన్నికలలో 498 మంది సభ్యులు ఎన్నికయ్యారు
C) ఓటు హక్కు కలిగిన మహిళలలో 40% తమ హక్కును ఉపయోగించుకున్నారు.
D) దేశం మొత్తం మీద 17,500 అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పోటీ చేశారు.

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, C మాత్రమే
2) A, D మాత్రమే
3) B, C మాత్రమే
4) A, C, D మాత్రమే

95. 2014 లోకసభ ఎన్నికల్లో పోటీచేసిన మొత్తం రాజకీయ పార్టీల సంఖ్య ఎంత?

1) 178
2) 239
3) 464
4) 482

96. క్రింది వాటిలో ఏది సరైనది?

1) రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతుల ఎన్నికలు ఒకే రకంగా, ఒకే రకం ఓటర్లతో నిర్వహిస్తారు.
2) రాష్ట్రపతిని ప్రత్యక్ష ఎన్నికల ద్వారా, ఉపరాష్ట్రపతిని పరోక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకుంటారు.
3) అన్ని రాష్ట్రాల శాసన సభ్యులు, పార్లమెంటు ఉభయ సభల సభ్యులు రాష్ట్రపతిని ఎన్నుకుంటారు.
4) అన్ని రాష్ట్రాల శాసన సభ, శాసన మండలి సభ్యులు, లోకసభ, రాజ్యసభ సభ్యులు రాష్ట్రపతిని ఎన్నుకుంటారు.

97. క్రింది వారిలో తెలంగాణ సాయుధ పోరాట కాలంలో అనేక బుర్రకథా ప్రదర్శనలు ఇచ్చిన వారెవరు?

1) నాజర్
2) సుద్దాల హనుమంతు
3) పైడి యాదగిరి
4) షేక్ బందగి

98. తోలుబొమ్మలాటకు సంబంధించి క్రింది వాటిని పరిగణించండి:

A) ఈ బొమ్మలను జంతు చర్మాన్ని శుద్ధిచేసి, కొంతమేరకు పారదర్శకంగా చేస్తారు.
B) పాత్ర వయస్సు, స్వభావాలను బట్టి ఈ బొమ్మలు 1 నుండి 6 అడుగుల వరకు ఉంటాయి.
C) ఈ ఆటలో కథనం, గాత్రం పురుషులు మాత్రమే చేస్తారు.
D) ప్రదర్శనకు చతురస్రాకారంలో నాలుగు వెదురు బొంగులకు తెల్లని గుడ్డ కట్టి తెరగా ఉపయోగిస్తారు.

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, B, C మాత్రమే
2) B, C, D మాత్రమే
3) A, B, D మాత్రమే
4) A, C, D మాత్రమే

99. "కొమరం భీం" సినిమాకు సంబంధించి క్రింది వాటిని పరిగణించండి:

A) ఈ సినిమా తీసిన 20 ఏండ్ల తరువాత విడుదలైంది.

B) ఈ సినిమా కథానాయక పాత్రను ముకుందంగారి భూపాల్ రెడ్డి పోషించాడు.

C) ఈ చిత్రానికి బి. నర్సింగరావ్ దర్శకత్వం వహించాడు.

D) ఈ చిత్రానికి జాతీయ సమగ్రతకు సంబంధించి ఉత్తమ చిత్రం బహుమతి లభించింది

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, B మాత్రమే
2) B, C మాత్రమే
3) A, B, D మాత్రమే
4) A, C, D మాత్రమే

100. క్రింది పత్రికలు అవి వెలువడిన సంవత్సరానికి సంబంధించి సరిగ్గా జతపరచబడనిది ఏది?

1) బెంగాల్ గజెట్: 1780
2) అమృత్ బజార్ పత్రిక: 1885
3) ది హిందూ: 1878
4) కేసరి: 1881

101. క్రికెట్టు ఆటలోని బౌలింగు ప్రక్రియలో రెండు ముఖ్య నైపుణ్యాలకు-"దూస్రా" "రివర్స్ స్వింగ్"-బీజం వేసిన దక్షిణ ఆసియా దేశం ఏది?

1) బంగ్లాదేశ్
2) పాకిస్తాన్
3) భారతదేశం
4) శ్రీలంక

102. రాష్ట్రాల శాసనసభ సభ్యుల ఎన్నికలలో పోటి చేయడానికి ఒక వ్యక్తికి ఉండాల్సిన అర్హతలను పరిగణించండి:

A) భారతదేశ పౌరుడై ఉండాలి.

B) 21 సంవత్సరాల వయస్సు దాటి ఉండాలి.

C) ఎలాంటి లాభదాయకమైన ప్రభుత్వ పదవులలో ఉండరాదు.

D) దేశంలో ఎక్కడైనా ఒక ఓటరుగా నమోదు చేసుకొని ఉండాలి.

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, B, D మాత్రమే
2) A, B, C మాత్రమే
3) A, C మాత్రమే
4) B, C, D మాత్రమే

103. గ్రామ పంచాయతీకి సంబంధించి క్రింది వాటిని పరిగణించండి:

A) సర్పంచ్, ఉప సర్పంచ్ పదవుల రెండింటికి గ్రామ ప్రజలు ప్రత్యక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకొంటారు.

B) సర్పంచ్ గ్రామానికి మొదటి పౌరుడు.

C) సర్పంచ్ లేనప్పుడు ఉప సర్పంచ్ ఆ బాధ్యతలను నిర్వహిస్తాడు.

D) ప్రతి గ్రామ పంచాయితీకి ఒక కార్యదర్శిని, మేజర్ (పెద్ద) గ్రామ పంచాయతీ అయితే ఒక కార్యనిర్వాహణ అధికారిని ఎన్నుకుంటారు.

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, B మాత్రమే
2) B, C మాత్రమే
3) A, B, C మాత్రమే
4) A, C, D మాత్రమే

104. పురపాలక సంఘాలకు సంబంధించి క్రింది అంశాలను పరిగణించండి:

A) సాధారణంగా పురపాలక సంఘాల ఎన్నికలు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి.

B) కౌన్సిలర్/కార్పొరేటర్‌గా ఎన్నిక కావడానికి కనీస వయస్సు 18 సంవత్సరాలు.

C) పురపాలక సంఘాలు నీటి సరఫరా, రోడ్లు, మురికి కాలవలు వేయడం, వాటి నిర్వహణ, పాఠశాలలు, ఆసుపత్రుల నిర్వహణ మొదలగు పనులు చేస్తాయి.

D) మునిపాలిటీలు అయితే మేయర్, కార్పొరేషన్ అయితే చైర్మన్‌లు ఈ సంస్థలకు పెద్దలుగా వ్యవహరిస్తారు.

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, B మాత్రమే
2) B, D మాత్రమే
3) A, C మాత్రమే
4) A, C, D మాత్రమే

105. ఐక్యరాజ్య సమితిలో 2014 వరకు ఉన్న సభ్యుల సంఖ్య ఎంత?

1) 182
2) 187
3) 191
4) 193

106. అలీన ఉద్యమ మొదటి సమావేశం ఎప్పుడు, ఎక్కడ జరిగింది?

1) 1955, జకార్త
2) 1958, బాండుంగ్
3) 1961, బెల్ గ్రేడ్
4) 1962, న్యూ ఢిల్లీ

107. 'బిసాంత్' అంటే ఏమిటి?

1) బంగారంతో చేయబడిన రోమను కాలం నాటి ప్రామాణిక నాణెం.
2) వెండితో చేయబడిన గుప్తుల కాలం నాటి ప్రామాణిక నాణెం.
3) రాగితో చేయబడిన మొఘల్ కాలం నాటి ప్రామాణిక నాణెం.
4) బంగారంతో చేయబడిన మౌర్యుల కాలం నాటి ప్రామాణిక నాణెం.

108. క్రింది వారిలో భారతదేశంలో తొలి బ్యాంకరు కానివారు ఎవరు?

1) జగత్ సేట్, బెంగాల్
2) అరుణ్‌జీ నాథ్‌జీ, సూరత్
3) తోడార్ మాల్, పాట్నా
4) చెట్టియార్, మద్రాస్

109. బ్యాంకులలో "ప్రాథమిక పొదుపు ఖాతాకు" సంబంధించి క్రింది అంశాలను పరిగణించండి:

A) కనీస విలువ అసలు లేకుండా ఈ ఖాతాను తెరువ వచ్చు.

B) ఈ ఖాతాను తెరవడానికి వ్యక్తులకు 18 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి.

C) నెలకు నాలుగు సార్లు నగదు తీసుకోవచ్చు.

D) ఎలక్ట్రానిక్ చెల్లింపు మార్గాల ద్వారా వచ్చిన సొమ్మును జమ చేయవచ్చు.

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, B, D మాత్రమే
2) B, C, D మాత్రమే
3) A, B, C మాత్రమే
4) A, C, D మాత్రమే

110. డిజిటల్ చెల్లింపు విధానాలకు సంబంధించి క్రింది అంశాలను పరిగణించండి:

A) NEFT (నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్ ఫర్) ద్వారా బదిలీ చేయడానికి కనీస ద్రవ్యం రూ. 1000/-, గరిష్టంగా ఎంతైనా చేయవచ్చు.

B) RTGS (రియల్ టైం గ్రాస్ సెటిల్మెంట్) ద్వారా బదిలీ చేయడానికి కనీస ద్రవ్యం రూ. 2 లక్షలు, గరిష్టంగా ఎంతైనా చేయవచ్చు.

C) మొబైల్ ఫోన్ ద్వారా ద్రవ్యాన్ని బదిలీ చేయడానికి IMPS (ఇమీడియెట్ పేమెంట్ సర్వీస్) ఉపయోగపడుతుంది.

D) ద్రవ్యాన్ని UPI (యునిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్) ద్వారా బదిలీ చేయడానికి IFSC (ఇండియన్ ఫైనాన్సియల్ సిస్టం కోడ్) అవసరంలేదు.

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, B, D మాత్రమే  2) B, C, D మాత్రమే

3) A, B, C మాత్రమే  4) A, C, D మాత్రమే

111. అధిక శ్రామికులను, అధిక జీవ రసాయనిక ఎరువులను, నీటిపారుదలను ఉపయోగించుకొని అధిక దిగుబడిని సాధించే వ్యవసాయ విధానాన్ని ఏమంటారు?

1) సాధారణ జీవనాధార వ్యవసాయం  2) సాంద్ర జీవనాధార వ్యవసాయం

3) సేంద్రియ వ్యవసాయం  4) ఏక వాణిజ్య పంట వ్యవసాయం

112. క్రింది వాటిలో ఒకటి భారతదేశ పంట కాలాలలో భాగం కాదు:

1) రబీ  2) ఖరీఫ్  3) జాయద్/జయాద్  4) తర్ఫీద్

113. క్రింది వాటిలో శీతాకాలంలో కొద్దిపాటి వర్షపాతంతో పండించే ముఖ్యమైన పంటలలో భాగం కానిది ఏది?

1) శనగలు  2) బార్లీ  3) వరి  4) ఆవాలు

114. ప్రపంచ ఉత్పత్తిలో అగ్రభాగాన భారతదేశంలో పండే రెండు రకాల పంటలు ఏవి?

1) గోధుమలు, వరి  2) పప్పుధాన్యాలు, నూనెగింజలు

3) చెరకు, తేయాకు  4) రబ్బరు, కాఫీ

115. క్రింది ఖనిజ/పారిశ్రామిక రంగాలను వాటి ప్రాంతాలతో జతపరచండి:

| **పరిశ్రమలు** | **ప్రాంతాలు** |
|---|---|
| A) నూలు వస్త్రాలు | 1) తాల్చేర్ |
| B) మైకా | 2) హజీరా |
| C) బొగ్గు గనులు | 3) వడోదర |
| D) రసాయనిక ఎరువుల కర్మాగారాలు | 4) గౌహతి |
| | 5) హజారీబాగ్ |

సరైన జవాబును ఎంచుకోండి:

1) A-4; B-3; C-5; D-2  2) A-5; B-4; C-1; D-3

3) A-4; B-5; C-2; D-1  4) A-3; B-5; C-1; D-2

116. అనియత రంగంలో రుణాల గురించి క్రింది వాటిని పరిగణించండి:

A) రుణదాతలు రుణాలు అందించే వడ్డీ విషయాల్లో తేడాలు ఉండవు.

B) రుణదాతలు రుణాలు అందించే విషయాల్లో తమ స్వంత పద్ధతులను పాటిస్తారు.

C) రుణదాతలు రుణాన్ని తిరిగి రాబట్టడానికి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను చేపడతారు.

D) రుణదాతలు అధిక వడ్డీలు వసూలు చేస్తారు.

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, B, D మాత్రమే 2) B, C, D మాత్రమే

3) A, C, D మాత్రమే 4) A, B, C, D

117. భారతదేశంలో ఆహార ధరల సూచికను ఏ సంవత్సరం నుండి ప్రారంభించారు?

1) 1991 2) 2001 3) 2009 4) 2010

118. చెలామణిలో ఉన్న ద్రవ్య సరఫరాను తగ్గించాలనుకున్నప్పుడు ప్రభుత్వం చేపట్టే చర్యలకు సంబంధించి క్రింది అంశాలను పరిగణించండి:

A) సంపన్న ఆదాయ వర్గాలపై అధిక పన్నులు విధించబడతాయి.

B) అనేక వినియోగ వస్తువులపై అధిక పన్నులు విధించబడతాయి.

C) ప్రజల కొనుగోలు శక్తిని తగ్గిస్తారు.

D) ప్రజల కొనుగోలు శక్తిని పెంచుతారు

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, B, D మాత్రమే 2) B, D మాత్రమే

3) A, B, C మాత్రమే 4) A, C మాత్రమే

119. రసాయనాల వాడకంవల్ల పర్యావరణం, మనుష్యులు, పక్షులపై పడే ప్రభావాన్ని ఎత్తి చూపిన "సైలెంట్ స్ప్రింగ్" అను గ్రంథ రచయిత ఎవరు?

1) రేచల్ కార్సన్ 2) ఎడ్వర్డ్ హేమింగో 3) వందనా శివ 4) మనేకా గాంధీ

120. అనేక సంవత్సరాల పాటు అత్యధిక మోతాదులలో ఎండోసల్ఫాన్ అను పురుగుల మందును వినియోగించడంవల్ల కేరళలోని ఏ ప్రాంతంలో గాలి, నీరు, పర్యావరణం కలుషితమైనాయి?

1) కొమరగం 2) కొట్టాయం 3) కాసర్ గోడ్ 4) కోవాలం

121. క్రింది సంవత్సరాలలో భారతదేశంలో మొదటి సంపూర్ణ జనగణన (సెన్సస్) చేయడం ఎప్పటి నుండి మొదలైనాయి?

1) 1871 2) 1881 3) 1891 4) 1901

122. భారతదేశ జనాభాలో లింగ నిష్పత్తికి సంబంధించి క్రింది వాటిని పరిగణించండి:

A) భారతదేశంలో పురుషుల కంటే ఎప్పుడూ స్త్రీల సంఖ్య తక్కువగానే ఉంది.

B) భారతదేశంలో ప్రతి 100 మంది మగపిల్లలకు 103 ఆడపిల్లలు పుడుతున్న 0-5 ఎండ్లలోపు బతికి బట్ట కడుతున్న ఆడపిల్లల సంఖ్య చాల తక్కువ.

C) ఒకే పరిస్థితులు ఉంటే మగపిల్లకంటే ఆడ పిల్లలు ఎక్కువ మనగలుగుతారని వైద్య పరిశోధనలు వెల్లడిస్తున్నాయి

D) 2011 జనాభా గణాంకాల ప్రకారం భారతదేశంలో లింగ నిష్పత్తి 1000 మంది పురుషులకు 970 స్త్రీలు ఉన్నారు.

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, D మాత్రమే
2) B, C, D మాత్రమే
3) A, B, C మాత్రమే
4) B, D మాత్రమే

123. 2011 జనాభా గణాంకాల ప్రకారం భారతదేశంలో స్త్రీ, పురుష అక్షరాస్యతా శాతాలు ఎంత?

1) 60.16%; 72.31% వరుసగా
2) 65.46%; 82.14% వరుసగా
3) 69.23%; 84.17% వరుసగా
4) 71.34%; 88.21% వరుసగా

124. పట్టణ ప్రాంతంలో ఒక మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే సగటున తీసుకోవాల్సిన కేలరీల సంఖ్య ఎంత?

1) 2,800 కిలో కేలరీలు
2) 2,700 కిలో కేలరీలు
3) 2,100 కిలో కేలరీలు
4) 3,200 కిలో కేలరీలు

125. క్రింది స్థాయి ప్రజా ఆరోగ్య సేవల వ్యవస్థకు సంబంధించి క్రింది అంశాలను పరిగణించండి:

A) మండల స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉంటాయి.

B) ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్రింద 12 ఉపకేంద్రాలు గ్రామాల్లో ఉంటాయి.

C) ప్రతి 4-5 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఒక 30 పడకలు కలిగిన ప్రజా ఆరోగ్య కేంద్రం ఉంటుంది.

D) డివిజన్ స్థాయిలో 100 పడకలతో ప్రాంతీయ ఆసుపత్రి ఉంటుంది.

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, B మాత్రమే
2) A, C, D మాత్రమే
3) B, C, D మాత్రమే
4) A, B, C, D

126. భారతదేశంలో ఎంత శాతం జనాభా జబ్బులు పడినప్పుడు అవసరమైన మందులు కొనగల స్థితిలో ఉన్నారు?

1) 20% మంది మాత్రమే
2) 26% మంది మాత్రమే
3) 31% మంది మాత్రమే
4) 38% మంది మాత్రమే

127. వర్షపాత స్థాయిలకు సంబంధించి క్రింది అంశాలను పరిగణించండి:

A) సగటు వర్షపాతం కంటే 19% ఎక్కువ నుంచి 19% తక్కువ ఉన్నచో 'సాధారణ వర్షపాతం' అంటారు.

B) సగటు వర్షపాతం కంటే 20% ఎక్కువ ఉన్నచో 'అధిక వర్షపాతం' అంటారు

C) సగటు వర్షపాతం కంటే 20% నుంచి 59% తక్కువ వరకు ఉన్నచో 'తక్కువ వర్షపాతం' అంటారు.

D) సగటు వర్షపాతం కంటే 60% తక్కువ ఉన్నచో 'బాగా తక్కువ వర్షపాతం' అంటారు.

సరైన జవాబును ఎంచుకోండి:

1) A, B మాత్రమే
2) C, D మాత్రమే
3) A, B, C మాత్రమే
4) A, B, C, D

128. క్రింది వాటిలో మానవ నిర్మిత విపత్తు కానిది ఏది?
   1) 1984 లో భోపాల్ గ్యాస్ విషాదం
   2) 2003 లో కుంభకోణంలో పాఠశాలలో అగ్ని ప్రమాదం
   3) 1997 లో ఢిల్లీలోని ఉపహార్ సినిమా హాలులో అగ్ని ప్రమాదం
   4) 2004 హిందూ మహా సముద్రంలో సునామి

129. ఈ దిగువ వాటిలో ఏది సాంఘికశాస్త్రము యొక్క భావనను సరిగా తెలుపును?
   1) సాంఘిక శాస్త్ర అంశమునకు సంబంధించి కొన్ని విషయముల యొక్క మిశ్రమము
   2) మౌళికమైన శాస్త్ర విజ్ఞానము, భాషలు, కళలు, క్రాఫ్ట్, పని అనుభవము మున్నగు విషయములను తొలగించగా మిగిలిన పాఠశాల విషయముల కూడిక.
   3) ఇది అన్ని రంగాల అధ్యయనం
   4) చరిత్ర, రాజనీతి శాస్త్రము, ఆర్థిక శాస్త్రము, భూగోళ శాస్త్రము, పౌరనీతి, మానవ వికాస అధ్యయన శాస్త్రం మున్నగు విషయములకు సంబంధించిన ప్రధాన అంశములను అభ్యాసనా అనుభవాలను దగ్గరగా, తగిన విధముగా సమగ్రపరచినది.

130. నానాజాతి సమితి మరియు ఐక్యరాజ్య సమితి పనితీరులోని తేడా కింది వాటిలో దేనివలన స్పష్టమవుతుంది?
   ఎ) అధికార సమతుల్యత        బి) నిరాయుధీకరణ
   సి) ఉమ్మడి రక్షణ        డి) అంతర్జాతీయ వివాదములను చర్చించు వేదిక
   పై ప్రశ్న ఈ లక్ష్య సాధనను పరీక్షించుటకు ఉద్దేశించబడినది.
   1) వినియోగము   2) అవగాహన   3) జ్ఞానము   4) వైఖరి

131. ఈ దిగువ పేర్కొనబడిన వివరణలను పరిశీలించండి:
   ఎ) ఉద్దేశములు స్పృహతో యోచన చేసిన గమ్యాలు, విలువలు బోధనానంతరం లభించిన ఫలితాలు
   బి) ప్రయోగముల ఫలితాల ద్వారా ఉద్దేశములు ఉద్భవించును, విలువలు కల్పితమైనవి
   సి) ఉద్దేశములు ఆశించిన గమ్యాలు, విలువలు ఆశించిన ఫలితాలు
   డి) ఉద్దేశములు వాస్తవిక ఆధారమైనవి, విలువలు తాత్విక ఆధారమైనవి
   పై వాటిలో నుండి ఏ వివరణ / వివరణలు సరియైనది/వి.
   1) ఎ మరియు బి మాత్రమే        2) ఎ మరియు సి మాత్రమే
   3) డి మాత్రమే        4) ఎ మరియు డి మాత్రమే

132. ఈ దిగువ పేర్కొనబడిన జతలను గమనించండి:
   ఎ) వంశ చార్టు – వంశావళి అభివృద్ధి, ఎదుగుదల
   బి) ప్రవాహ చార్టు – కాల భావమును స్థల భావమునకు కుదించుట
   సి) టేబులర్ చార్టు – ఏక చూపుతో ఒక అంశమునకు సంబంధించిన అంశాలను సమగ్రంగా గ్రహించుటకు ఉపయోగపడును
   డి) టైమ్ లైన్ – వ్యవస్థీకృత అంశాలు - కార్యనిర్వాహక సంబంధం
   పై జతలలో సరిగా ఉన్న జత / జతలు:
   1) ఎ మరియు సి మాత్రమే        2) ఎ మరియు డి మాత్రమే
   3) బి మాత్రమే        4) ఎ మాత్రమే

133. సూక్ష్మబోధన అనగా:

1) చిన్న తరగతులకు బోధించుటకు ఉద్దేశించిన ఉపకరణ

2) పై తరగతులకు బోధించుటకు ఉద్దేశించిన ఉపకరణ

3) చిన్న చిన్న గ్రూపులకు బోధించుటకు ఉపయోగపడు ఉపకరణ

4) బోధనా ప్రక్రియలోని సంక్లిష్టతను సులభతరం చేయుటకు ఉద్దేశింపబడిన శిక్షణా విధానము

134. "సాంఘిక శాస్త్రం మనిషికి, అతని సాంఘిక, భౌతిక పరిసరముల మధ్య జరిగే చర్య, ప్రతి చర్యలకు సంబంధించినది. ఇది మానవ సంబంధాలను గురించి చర్చిస్తుంది"- సాంఘిక శాస్త్రం యొక్క ఈ నిర్వచనం వీరికి సంబంధించినది.

1) జాన్ వి. మైఖేలిస్ 2) ఎం.పి.ముఫట్ 3) ఇ.బి.వెస్లీ 4) జె.ఎఫ్.ఫారెస్టర్

135. ఈ దిగువ పేర్కొనబడిన వివరణలను పరిశీలించండి:

ఎ) 'పరిధి' అను పదము విశాలతకు సంబంధించినది

బి) 'పరిధి' అను పదము సమగ్రతకు సంబంధించినది

సి) 'పరిధి' అను పదము కొత్తదనమునకు సంబంధించినది

డి) 'పరిధి' అను పదము విస్తారతకు సంబంధించినది

1) బి మాత్రమే
2) ఎ మాత్రమే
3) ఎ మరియు బి మాత్రమే
4) ఎ, బి, సి మరియు డి

136. సాంఘికశాస్త్ర పాఠ్య పుస్తకములో "శీతోష్ణస్థితి' అను పాఠాన్ని కాఠిన్యత తారతమ్యముతో వివిధ గ్రేడులలో చేర్చనైనది. కరికులమ్ నిర్మాణములో ఈ పాఠ్యాంశమునకు సంబంధించి అనుసరించిన సూత్రము:

1) సమ సంబంధ ఉపగమనము
2) సమైక్యతా ఉపగమనము
3) ఏక కేంద్రీకృత ఉపగమనము
4) అంశరీతి ఉపగమనము

137. సాంఘికశాస్త్ర పరిధిని 'జాతి' వరకు ఈ స్థాయిలో విస్తరించబడినది:

1) రెండవ స్థాయిలో
2) ఐదవ స్థాయిలో
3) మూడవ స్థాయిలో
4) నాల్గవ స్థాయిలో

138. ప్రకల్పనా విధానములోని సోపానములను క్రమరూపంలో లేకుండా ఈ దిగువ పేర్కొనబడినవి.

ఎ) ప్రణాళికా రచన
బి) ఎంపిక చేయుట - ఉద్దేశించుట పర్పసింగ్
సి) సన్నివేశమును కల్పించుట
డి) నిర్వహణ, మూల్యాంకనము, నమోదు చేయుట

ఇందులో సరియైన సోపాన క్రమం:

1) ఎ, సి, బి, డి
2) సి, బి, ఎ, డి
3) ఎ, బి, డి, సి
4) బి, ఎ, సి డి

139. "మన రాజ్యాంగ నిబంధనలు" అను పాఠాన్ని సాంఘికశాస్త్ర పుస్తకములో చేర్చడం ఈ లక్ష్య సాధనకు సంబంధించినది:
   1) జాతీయ, అంతర్జాతీయ అవగాహనను పెంపొందించుట
   2) సహకారము, పరస్పర ఆధారము అను భావాలను పెంపొందించుట
   3) ఉత్తమ పౌరసత్వ భావాలను పెంపొందించుట
   4) మేధోపర, మానసిక వికాసము

140. ఆర్.సి.ఇ.ఎం. ఉపగమనములో నాల్గవ లక్ష్యం:
   1) సృజనాత్మకత 2) వినియోగము 3) వ్యవస్థీకరించుట 4) విస్పష్టమైన వాక్కు

141. "ఎడ్గర్ డేల్ శంఖు అనుభవాలు"- నుండి కొన్ని అనుభవాలను ఈ దిగువ పేర్కొనబడినవి:
   ఎ) నటనాత్మకంగా పాల్గొనుట బి) దృశ్య చిహ్నం
   సి) ప్రదర్శన డి) చలన చిత్రాలు
   దిగువ నుండి పైకి సరియైన క్రమం:
   1) ఎ, బి, డి, సి 2) సి, డి, ఎ, బి 3) ఎ, సి, డి, బి 4) డి, సి, ఎ, బి

142. హర్రో యొక్క వర్గీకరణ ప్రకారము "విస్తరింపలేని సందేశం"నకు సంబంధించిన క్రియాత్మకములు:
   1) ప్రత్యేక భంగిమలో ఉంచు, చిరునవ్వు 2) డాన్సు, స్కేట్
   3) కొరకడం, ఆపడం 4) పట్టుకొనడం, ప్రాకడం

143. ఈ దిగువ పేర్కొనబడిన వివరణలను పరిశీలించండి:
   ఎ) ఒక ప్రత్యేక అభ్యాసన గ్రూపునకు సిద్ధంచేసిన అభ్యాసనా అనుభవాలను కోర్ కరికులమ్ అంటాము
   బి) అభ్యాసకుల అందరికీ ప్రధానమైన అంశాలకు సంబంధించినది కోర్ కరికులమ్
   సి) కోర్ కరికులమ్ అనునది సాధారణ విద్యకు, ఉమ్మడి అభ్యాసనాలకు దగ్గరగా సంబంధించినది
   డి) కోర్ కరికులమ్ తగ్గించలేనంత సంక్షిప్త అంశాలను పొందుపరిచే ప్రయత్నం చేయును
   ఇందులో సరియైన వివరణ / వివరణలు:
   1) ఎ మాత్రమే 2) బి మరియు డి మాత్రమే
   3) ఎ మరియు డి మాత్రమే 4) బి, సి మరియు డి మాత్రమే

144. లక్ష్యాల వర్గీకరణలో భావావేశ రంగమునందు "అంకిత భావం" ఈ లక్ష్యమునకు సంబంధించినది:
   1) ప్రతిస్పందన 2) నిర్వహించుట 3) విలువ కట్టుట 4) స్వీకరించుట

145. కరికులమ్ నిర్మాణములో ఏ ఉపగమనము నందు విషయ అభ్యాసన నిరంతరముగాను అంతరాయము లేకుండను ఉండును?
   1) ఏక కేంద్రీకృత ఉపగమనము 2) సమ్మిళిత ఉపగమనము
   3) అంశ ఉపగమనము 4) సంశాధార ఉపగమనము

146. తరగతి గది బోధనా లక్ష్యాలు, సాధారణ ఉద్దేశములు అను వరుస క్రమములో, దిగువన చేర్చబడిన అంశము.

1) తరగతి గది బోధనా లక్ష్యాలు
2) సాంఘికశాస్త్ర బోధనా లక్ష్యాలు
3) సాంఘికశాస్త్ర బోధనా ఉద్దేశములు
4) సాంఘికశాస్త్ర బోధనా గమ్యాలు

147. "మన సూర్య సృష్టి" అను పాఠములో "విద్యార్థులు సూర్య సృష్టి మరియు గ్రహణములు అను అంశముపై పాఠశాల బులిటన్‌కు వ్యాసాన్ని రాయుదురు" అను స్పష్టీకరణ ఈ లక్ష్యమునకు సంబంధించినది:

1) అవగాహన
2) వినియోగము
3) నైపుణి
4) అభిరుచి మరియు ప్రశంస

148. సాంఘికశాస్త్ర విషయ జ్ఞానము మరియు అభ్యాసనా అనుభవాలు విద్యార్థుల మానసిక వికాసమును పెంపొందించుటకు తగిన అవకాశమును కల్గించును. ఇట్టి సాంఘికశాస్త్ర, బోధనా ప్రయోజనము ఈ విలువకు సంబంధించినది.

1) సాంఘిక విలువ
2) క్రమశిక్షణా విలువ
3) ప్రయోగాత్మక విలువ
4) వృత్తిపరమైన విలువ

149. సులభము నుండి క్లిష్టతకు వెళ్లుట అనునది.

1) ఒక పద్ధతి
2) ఒక సూత్రము
3) ఒక యుక్తి
4) ఒక టెక్నిక్

150. ఈ దిగువ వివరణలను పరిశీలించండి.

ఎ) ఆగమన పద్ధతిలో సాధారణ నుండి ప్రత్యేకమునకు, నిగమన పద్ధతిలో ప్రత్యేకము నుండి సాధారణకు వెళ్లుదురు
బి) ఆగమన పద్ధతిలో కంఠస్థమునకు ఒత్తిడి ఉండదు, నిగమన పద్ధతిలో కంఠస్థమే అన్నింటిని నిర్ణయించును
సి) ఆగమన పద్ధతి అధిక సమయమును తీసుకొనును, నిగమన పద్ధతి మితమైనది, తక్కువ సమయాన్ని తీసుకొనును
డి) ఆగమన పద్ధతి శిశువును మందకొడిగా తయారుచేయును, నిగమన పద్ధతి విద్యార్థిని అభ్యాసనా ప్రక్రియలో చురుకుగా పాల్గొనునట్లు చేయును

ఇందులో ఏ వివరణ / వివరణలు సరియైనవి?

1) ఎ మరియు బి మాత్రమే
2) ఎ మరియు డి మాత్రమే
3) బి మరియు సి మాత్రమే
4) డి మాత్రమే

151. ఈ దిగువ వాటిలో ఏది ఒక యుక్తి (డివైస్)?

1) కథనం చేయుట
2) ప్రశ్నించుట
3) అర్థం వివరించుట
4) వర్ణన

152. హెర్బార్టు పాఠ్య ప్రణాళికా విధానములోని సోపానములను వరుస క్రమములో లేకుండా ఈ దిగువ పేర్కొనబడినవి:

ఎ) ప్రదర్శన
బి) సాధారణీకరణ
సి) పోల్చుట మరియు కలయిక
డి) సిద్ధం చేయుట (తయారుచేయుట)
ఇ) వినియోగం

ఇందులో సరియైన క్రమమును గుర్తించుము.

1) ఎ, డి, సి, బి, ఇ
2) డి, సి, ఎ, ఇ, బి
3) డి, ఎ, సి, బి, ఇ
4) సి, డి, ఎ, ఇ, బి

153. "కరికులమ్ అనునది కళాకారుని చేతిలో, తన మనోభావాలకు అనుకూలంగా తన స్టూడియోలో ఆకృతిని ఇచ్చు పరికరము"- ఈ పాపులర్ లోకోక్తి ఈ విద్యావేత్తకు సంబంధించినది:

1) వాల్టర్ ఎస్ మున్రో
2) ఎడ్గర్ బి. వెస్లీ
3) బ్లూమ్
4) కన్నింగమ్

154. ఈ దిగువ వాటిలో ఏది సాంఘికశాస్త్ర ఉపాధ్యాయునికి కావలసిన ప్రత్యేక లక్షణము?

1) భావాలను చక్కగా వ్యక్తీకరించుట
2) హాస్యప్రదం
3) ప్రతిభావంతులైన మూర్తిమత్వము
4) వర్తమాన అంశాలపై చక్కని పరిజ్ఞానం

155. కరికులమ్‌ను సిద్ధం చేయుటలో ఒక సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విషయాన్ని భౌతిక, సాంఘిక పరిసరములతో జతపరిచాడు. ఈ ప్రక్రియ కరికులమ్ నిర్మాణమునకు సంబంధించిన ఈ సిద్ధాంతము ఆధారంగా ఉంది:

1) సమాజ కేంద్రీకృత సిద్ధాంతము
2) అన్యోన్య సంబంధ సిద్ధాంతము
3) మానవ సంబంధాలను అవగాహన చేసుకొను సిద్ధాంతము
4) అభిరుచి సిద్ధాంతము

156. సామాజిక శాస్త్రాలకు, సాంఘిక శాస్త్రాలకు మధ్య గల తేడాను తెలుపుటకు సంబంధించిన ఈ వివరములను పరిశీలించండి:

ఎ) రెంటి యొక్క కేంద్రం, దృష్టి వేరు వేరు
బి) సామాజిక శాస్త్రాలు పయోజన కేంద్రీకృతమైనవి, సాంఘికశాస్త్రం శిశు కేంద్రీకృతమైనది
సి) సామాజిక శాస్త్రాలు ప్రయోగాత్మకమైన మానవ వ్యవహారాలు, సాంఘికశాస్త్రం సిద్ధాంతపరమైన మానవ వ్యవహారాలు.
డి) సాంఘికశాస్త్రం కన్నా సామాజిక శాస్త్రాలు చాలా విశాలమైనవి

వీటిలో సరియైన వివరము / వివరములు:

1) ఎ, బి మరియు డి మాత్రమే
2) ఎ మరియు డి మాత్రమే
3) సి మాత్రమే
4) ఎ, బి, సి మరియు డి

157. "సంశ్లేషణకు", అనుబంధ క్రియా పదాలు:

1) వర్గీకరించండి, దృష్టాంతరములనివ్వండి
2) జతచేయండి, పొందండి
3) విశ్లేషించండి, భేదాన్ని చూపండి
4) విచక్షణ చేయండి, సంబంధం కనబరచండి

158. "కదలికలు, అభినయం, వాక్కులో తేడా, దృష్టిని సారించడం, చర్య, ప్రతి చర్యల విధానములో మార్పు, కొద్దిసేపు ఆగడం"- మున్నగు అంశములు సూక్ష్మ బోధనలో ఈ అంశమునకు సంబంధించినవి.

1) ఉద్దీపనలో వైవిధ్యత
2) వివరణ
3) దృష్టాంతరములను వాడటం
4) ప్రశ్నించడం

159. ఉపాధ్యాయునకు మరియు విద్యార్థికి ఉపయోగపడు బోధనోపకరణము.

1) సిలబస్
2) వర్కు బుక్స్
3) విషయముపై ఉన్నత పరిజ్ఞానం అందించు పుస్తకము
4) కార్యక్రమ రూప బోధనా సామాగ్రి

160. ఈ బోధనోపకరణములో వస్తువులు నిజ స్వరూపము కన్నా చిన్నగా కనిపిస్తాయి?

1) నమూనాలు
2) డయోరమాలు
3) ఎపిడియా స్కోపు
4) ప్రొజెక్టరు